గర్భిణులకు భోజన సదుపాయం

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ప్రాథమిక వైద్యశాల యందు గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనమును దర్శి మండలం పోతవరం గ్రామానికి చెందిన కోరే రంగ సాయి స్థానిక వైద్యశాలలో బుధవారం భోజన సదుపాయం సుమారు 200 మందికి కల్పించారు. ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ విచ్చేసి ముందుగా రక్త పరీక్ష కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఈ వైద్యశాల యందు ప్రతి నెల 9వ తేదీన జరిగే గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహిస్తుంటారని వారు భోజనానికి ఇబ్బందులు పడకుండా ఉండటానికి స్థానిక లైన్స్ క్లబ్ సభ్యులు ప్రతినెల వీరికి దాతల సహాయముతో భోజనం అందించడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. డాక్టర్ ప్రవీణ్ వర్కర్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు జేబీ రామారావు సభ్యులు వివి రమణ రావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ప్రకాశం, బాపట్ల జిల్లాలు

ఎంపీ మాగుంటకు చైర్మన్ పామర్తి కృతజ్ఞతలు

విశాలాంధ్ర - శింగరాయకొండ : శింగరాయకొండ లక్ష్మీనరసింహ దేవస్థానం చైర్మన్‌గా తనను నియమించడంలో కృషి చేసిన ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డికి, పామర్తి మాధవరావు కృతజ్ఞతలు తెలిపారు. దుశ్శాలువతో ఆయనను సత్కరించారు. దేవస్థానం పూజారులు ఉదయగిరి వెంకట శేషలక్ష్మీ నరసింహాచార్యులు, భాష్యం శేషలక్ష్మీ నరసింహాచార్యులు వేద ఆశీర్వాదంతో మాగుంటను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఎస్ఏఐకి ఉప్పుగుండూరు క్రీడాకారుడు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన గుంతోటి సిటిజన్ తండ్రి ఎలీషా వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో తమిళనాడు ఎస్ఏఐ (స్పోర్ట్ ఆథారిటీ ఆఫ్ ఇండియా)కు ఎన్నికయ్యారు. సిటిజన్ తండ్రి ఎలీషా కూడా వాలీబాల్ క్రీడాకారుడు. ఈ క్రమంలోనే సిటిజన్ కూడా వెయిట్ లిఫ్టింగ్లో ఆసక్తి పెంచుకున్నాడు. తండ్రి ఎలీషా, పీడీ అంకమ్మరావు స్ఫూర్తితో శిక్షణలో రాటుదేలాడు. ఇక గ్రామానికి చెందిన కే విఠల్ సహకారంతో ఎస్ఏఐలో సీటు దక్కించుకున్నారు. భవిష్యత్లో మరిన్ని పతకాలు సాధించి గ్రామానికి తల్లిదండ్రులకు గుర్తింపు తేవాలని పలువురు ఆకాక్షించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే.పీ. రంగనాయకులు, హైస్కూల్ హెచ్ఎం ఈవి రమణయ్య, సామాజిక కార్యకర్త తెలగతోటి శామ్యూల్ ఆయన్ను అభినందించారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తాం

కలెక్టరు ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అన్ని బీసీ కులాలలోని అర్హులకు అందేలా చూస్తామని జిల్లా కలెక్టరు ఏఎస్ దినేష్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం బి.సి. కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక అవ గాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆయన బి.సి. ఉప కులాలు ఎదుర్కొంటున్న సమస్యలు, పథకాల అమలు పురోగతిపై ఆరా తీశారు. జిల్లా చరిత్రలోనే తొలిసారిగా ఈ విధమైన సమావేశం నిర్వహించినందుకు కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు ముందుగా కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆయా కులాలకు ఎదురవుతున్న సమస్యలను కలెక్టరు దృష్టికి తెచ్చారు. గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి. కార్యక్రమాలకు ప్రొటోకాల్ ప్రకారం తమను పిలవడంలో స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు చెప్పారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ సమావేశాలకు కూడా తమను ఆహ్వానించేలా చూడాలని కలెక్టరును కోరారు. చేతి వృత్తిదారుల ఉత్పత్తులకు ఆదరణ కల్పించాలని. బస్టాండులు, రైల్వే స్టేషన్లలో మట్టి టీ గ్లాసుల విక్రయానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మేదరులు తయారు చేసిన వస్తువుల విక్రయానికి నిర్దిష్ట స్థలాలు కేటాయించాలని, శ్మశాన వాటికలు, దోబీఘాట్లు ఆక్రమణకు గురికాకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో బి.సి. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు వెంకటేశ్వరరావు, మేదర, దేవాంగ, శ్రీవైష్ణవ, టైలర్స్, రజక, క్షత్రియ, ఆరెకటిక, పద్మశాలి, కృష్ణబలిజ, తొగాట, నాయీ బ్రాహ్మణ, సూర్య బలిజ, వాల్మీకి, ఈడిగ, యాదవ, షేక్ అగ్నికుల క్షత్రియ, బట్రాజ, ఎం.బి.సి కుమ్మరి. ఏ.ఎం.ఎస్.ఎఫ్.సి, తదితర కార్పొరేషన్ల డైరెక్టర్లు, చైర్మన్లు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సమాజంపై అవగాహన పెంచుకోవాలి

విద్యార్థి దశలో ఉన్నప్పటి నుంచే సమాజంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టరు ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. ఓటర్లుగా నమోదు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు బుధవారం ఒంగోలులోని ఆంధ్రకేసరి విద్యా కేంద్రం (ఏ.కె.వి.కె)లో విద్యార్థులకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టరు మాట్లాడుతూ సమర్థవంత మైన పరిపాలన కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా పేరు నమోదు చేయించుకోవాలని కలెక్టరు చెప్పారు. సమర్థ వంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే బాధ్యత ఓటర్లందరిపై ఉందని చెప్పారు. ఈ విషయంపై విస్తృత అవగాహన కల్పించడంలో బి.ఎల్.ఓ.లు చురుకైన పాత్ర పోషించాలని కలెక్టరు అన్నారు. అనంతరం ఓటర్లుగా నమోదు కోసం విద్యార్థులతో నిర్వహించిన వాక్ థాన్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ సహాయ సంచాలకులు వీరాంజనేయులు, ఒంగోలు తహశీల్దారు మురళి పాల్గొన్నారు.

నూతన సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని వేముల పాడు రెవెన్యూ గ్రామపంచాయతీ పరిధిలోని గాయంవారిపల్లిలో నూతన సబ్ స్టేషన్‌కి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే బుర్ర మాట్లాడుతూ రైతులులో వోల్టేజ్ సమస్య నుండి గట్టెక్కాలని ఉద్దేశంతో వేములపాడు రెవెన్యూ గ్రామముకు నూతన సబ్ స్టేషన్‌ను దాదాపు రెండు కోట్ల రూపాయలతో ముంజూరు చేయడం జరిగిందని అన్నారు. అలానే పనులు పూర్తి చేసి రైతులకు, వినియోగదారులకు అందుబాటులో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీపీ గాయం సావిత్రి,మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఒంగోలు ఏడి గాయం వినయ్ కుమార్ రెడ్డి, ప్రకాశం జిల్లా విద్యుత్ ఎస్సీ, కనిగిరి డిఈ, ఏఈ మరియు మండలం సింగిల్విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసరెడ్డి,వైస్ ఎంపీపీ బెంజిమెన్ రుద్రపాటి శోభ, మండల ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, మది తిరుపతయ్య, భవనం కృష్ణారెడ్డి, పిచ్చిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గురుప్రసాద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చక్కా రామకృష్ణ, ఆదినారాయణ మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ, సర్పంచ్ కత్తి రాజారావు, కత్తి తిరుపాలు, మధు, విద్యుత్ సిబ్బంది తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారు 'సజ్జల'తో 'కదిరి' భేటీ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజానీకానికి ఏ విధంగా దగ్గరవుతున్నాయనే దాని గురించి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావుని అడిగి తెలుసుకున్నారు. తాడేపల్లిలో బుధవారం సజ్జల రామకృష్ణారెడ్డిని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎటువంటి దళారీ తనం లేకుండా ప్రజలకు సక్రమంగా చేరుతున్నాయా లేదా ఏమైనా పొరపాట్లు జరుగుతున్నాయా అని తెలుసుకున్నారు. కనిగిరి ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఫ్లోరిన్ రహిత మంచినీటి సరఫరా చేసే బృహత్తర పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేశారని ఆ పనులు సాగుతున్న నేపథ్యంలో ప్రజల నుండి వస్తున్న స్పందనను కూడా అడిగి తెలుసుకున్నారు. మెట్ట ప్రాంత ప్రజల సుదీర్ఘ స్వప్నమైన వెలుగొండ ప్రాజెక్టు పనులపై ప్రజలు, రైతుల నుంచి వస్తున్న స్పందనను కూడా అడిగి తెలుసుకున్నారు. కనిగిరి నియోజకవర్గంలో ప్రజల అవసరాలు మౌళిక సమస్యలు తీర్చడానికి ప్రభుత్వము నుండి కావలసిన సహకారం ఏమిటని వాటికి కావలసినవనరుల గురించి తెలుసుకున్నారు. పై విషయాలను చర్చించిన అనంతరం వాటిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని సజ్జల తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో వైయస్సార్సీపి పార్టీలో జరుగుతున్న పరిణామాల గురించి అనధికారికంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా మధుసూదన్‌రెడ్డి, నార్త్ అమెరికా రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి పి రత్నాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మెరుగైన సేవలందిస్తున్న 'రెడ్ క్రాస్'

వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు

విశాలాంధ్ర-ఒంగోలు : రెడ్ క్రాస్ సంస్థ అధునాతన సౌకర్యాలను సమకూర్చుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోందని జిల్లా కలెక్టరు ఏ.ఎస్. దినేష్ కుమార్ ప్రశంసించారు. రక్త సేకరణ కోసం ఈ సంస్థకు అందుబాటులోకి వచ్చిన వాహనాన్ని బుధవారం ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డితో కలిసి ఆయన కలెక్టరేట్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రక్తదానం చేసేవారు ఒంగోలు రావలసిన అవసరం లేకుండా ఈ వాహనమే ఆయా ప్రాంతాలకు వెళ్లి రక్తం సేకరించే సదుపాయం కూడా ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిందన్నారు. జిల్లాలోని అవసరాన్ని గుర్తించి తగిన పరికరాలతో కూడిన రూ.6.3 లక్షల విలువైన ఈ వాహనాన్ని ఎం.పి. ల్యాడ్స్ నిధులతో సమకూర్చిన మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎం.పి. మాట్లాడుతూ బ్లడ్ కాంపొనెంట్స్ను వేరు చేసేందుకు అవసరమైన సుమారు కోటి రూపాయల విలువైన పరికరాలను రాష్ట్ర రెడ్ క్రాస్ యూనిట్ వారు ప్రకాశం జిల్లాకు మంజూరు చేశారని చెప్పారు. దీని ద్వారా పేద ప్రజలు ప్రైవేటు బ్లడ్ బ్యాంకులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గిందన్నారు. ఈ క్రమంలో రక్త సేకరణకు వాహన అవసరాన్ని గుర్తించి ప్రస్తుతం దీనిని ఎం.పి.ల్యాడ్స్ నిధులతో సమకూర్చినట్లు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి ఉపయోగపడేలా ఆరోగ్యవంతులందరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్, సెక్రటరీ భాస్కరరావు, కోశాధికారి డి.వి.రాఘవయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.హెచ్. వెంకటేశ్వరరెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు బివి రెడ్డి, ప్రసన్నరాజు, జనార్ధన్, నరసింహారావు, స్టెప్ సిఈఓ బాబూరావు పాల్గొన్నారు.

కల్యాణం కమనీయం

కనుల పండువగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు : శ్రీ శ్రీనివాస కల్యాణ మహోత్సవం ఒంగోలులోని శ్రీకరి ఎంపైర్స్ కన్నుల పండుగగా బుధవారం నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన సతీమణి సచి దేవి, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి, కోడలు కావ్యలు కళ్యణోత్సవాన్ని జరిపించారు. శ్రీనివాసుని కళ్యణోత్సవాన్ని తిరుమల, తిరుపతి దేవస్థానం నుండి వచ్చిన వేదపండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ సందరప్భంగా ప్రాంగణమంతా గోవిందా నామ స్మరణతో మార్మోగింది. కేవలం ఒంగోలు నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి వేలాది మంది భక్తులు విచ్చేశారు. ఈ సందర్భంగా తిరుమల, తిరుపతి దేవస్థానం గాయకురాలు, పద్మశ్రీ శోభారాజ్ బృందం ఆలపించిన అన్నమయ్య కీర్తనలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచాయి. కళ్యణోత్సవం అనంతరం భక్తులకు దర్శనం నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. కార్య క్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే సుదాకర్ బాబు, బుర్ర మధుసూదన యాదవ్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక కొమ్మరాం కట్ట సెంటర్లో నూతనంగా రూ.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే అన్నా రాంబాబు బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనేది ఒకప్పటి మాట, వైద్యులు ఉండేవారు కాదన్నారు. వసతులు శూన్యం, ఫలితంగా పేద రోగులు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లాలంటేనే భయ పడేవారు కానీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిందని, ప్రజల ఆరోగ్యానికి సర్కారు అమిత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఈ క్లినిక్ కాంట్రాక్టర్ అయిన బాదం గోపాల్‌ని పరిమిత కాలంలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, నగర పంచాయతీ కమీషనర్ పాల్గొన్నారు.

పప్పు..సాంబార్‌గా మారి రాత్రికి రసం అవుతుంది

కస్తూర్బా పాఠశాల బాలికల ఆవేదన

కురిచేడు కస్తూరిబా పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక వై ఆర్ జడ్పీ పాఠశాలను జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరును పరిశీలించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు అక్కడి నుండి కస్తూరిబా బాలిక పాఠశాల తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అన్నం దొడ్డు బియ్యంతో వండినట్లు ఉందని సరిగా లేవని మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని స్పెషలాఫీసులు తెలియజేశారు. ఈ నేపథ్యంలో బాలికలను పాఠశాలల్లో మధ్యాహ్న భోజనమును గురించి వివరణ కోరగా భోజనం బాగాలేదని కూర కూడా ఉడికించడం లేదని సరిపోయే విధంగా పెట్టడం లేదని ఆమె దృష్టికి తీసుకుపోయారు. అలాగే పప్పు సాంబారుగా మారి రాత్రికి రసం చేసి మాకు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలతో కలిసి భోజనం చేశారు. ఒక తల్లి లాగా గోరుముద్దలు తినిపించారు. స్టాక్ రూమును పరిశీలించి పద్ధతులు మార్చుకోవాలని స్పెషల్ ఆఫీసర్‌కు హెచ్చరించారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. 10వ తరగతి విద్యార్థులు సమావేశమై బాగా చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయభాస్కర్, ఎంపీడీవో వట్టికూటి భవ్య, మండల విద్యాశాఖ అధికారి ఆరు వస్త్రం నాయక్, జడ్పిటిసి నుసం వెంకట నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ వీర గంధం కోటయ్య, ఎంపీటీసీ ఆవుల లక్ష్మీ వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కేసనపల్లి కిష్టయ్య, వైఎస్ఆర్ పార్టీ నాయకులు ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, నారు శ్రీనివాస్‌రెడ్డి, గోగులముడి లింగారెడ్డి, బెల్లం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సీనియర్ నేత అహ్మద్‌బాషా మృతి

పలువురి సంతాపం

విశాలాంధ్ర - శింగరాయకొండ : శింగరాయకొండ వైఎస్ఆర్ సిపి మైనారిటీ నాయకులు షేక్ అహ్మద్‌బాషా బుధవారం తుదిశ్వాస విడిచారు. వైసిపిలో చాలాకాలంగా పనిచేస్తున్న అహ్మద్ భాషా మృతి పార్టీకి తీరని లోటని కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. అహ్మద్‌భాషా అనా రోగ్యంగా ఉన్న విషయం తెలుసుకున్న వరికూటి మంగళవారం ఆయనను పరా మర్శించేందుకు ఒంగోలులోని ఆసుపత్రికి వెళ్ళారు. అహ్మద్‌భాషా మృతి విషయం తెలిసిన వరికూటి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి తీరని లోటని వరికూటి పేర్కొన్నారు. అహ్మద్‌భాషా మృతి పట్ల పలువురు శింగరాయకొండ వైసిపి నేతలు సంతాపం తెలియచేశారు.

దొంగలు బాబోయ్ దొంగలు

హడలిపోతున్న ఒమ్మెవరం గ్రామస్తులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఒమ్మెవరం గ్రామస్థులు చైన్ స్నాచర్ల పేరు చెబితేనే హడలిపోతున్నారు. పక్షం రోజుల్లో రెండు పర్యాయాలు దొంగతనాలు జరిగాయి. దీంతో మహిళలు మెడలలో గొలుసు వేసుకోవాలంటే భయపడుతున్నారు. తాజాగా కోట విజయలక్ష్మి మెడలో గొలుసును దొంగతనం చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మూడు రోజుల క్రితం ఆమె పశువులను మేపేం దుకు గ్రామంలోని కోదండరామయ్య చెరువు వైపు వెళ్లింది. మధ్యాహ్నం సమయంలో బుల్లెట్పై మాస్కులతో వచ్చిన ముగ్గురు ఆమె పెడరెక్కలు విరిచి నోటిలో స్పాంజీ కుక్కి భౌతికంగా దాడి చేశారు. అనంతరం ఆమె మెడలో గొలుసు, కాలి మెట్టెలు తీసుకుపోయారు. అది గిల్టు నగ కావడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. పదిహేను రోజుల కోసం గ్రామంలోనే మేడా కాంతమ్మ ఇంట్లోకి దుండగులు చొరబడి ఆమె మెడలో గొలుసు దొంగించిన సంగతి తెలిసిందే. దీంతో గ్రామస్థులు వరస దొంగతనాలపై హడలిపోతున్నారు.

భైరవకోనలో పూజలు చేసిన దామచర్ల, ఉగ్ర

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పర్యాటకకేంద్రమైన భైరవకోనలో కనిగిరి టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ భైరవకోనను సందర్శించి పూజలు చేశారు. కార్తీక మాసం సందర్భంగా బుధవారం భైరవకోన దేవస్థానంలో త్రిముఖ దుర్గాదేవికి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. ముందుగా వారు వాటర్ పాల్స్‌ను సందర్శించి అనంతరం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తుల వెంకటాద్రి, షేక్ నాయబ్‌రసూల్, ఒంగోలు పార్లమెంట్ పార్టీ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సింగరాజు వెంకట్రావు మృతికి ఆకుపాటి నివాళి

విశాలాంధ్ర-పామూరు : ఒంగోలు పట్టణ వైసిపి అధ్యక్షులు, ప్రకాశం జిల్లా ఒడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి భర్త సింగరాజు వెంకట్రావు అకాల మృతి వైసిపికి, స్వతహాగా మా కుటుంబానికి తీరనిలోటని పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ అన్నారు. బుధవారం వెంకట్రావు పార్థివదేహాన్ని సందర్శించి ఆకుపాటి వెంకటేష్ ఘన నివాళులు అర్పించారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డికి అత్యంత ఆప్తుడిగా పేరు తెచ్చుకొని, జిల్లాలోని కాపు సామాజిక వర్గానికి అండదండగా ఉంటూ తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి ఆదరాభిమానాలని చూరగొన్న వెంకట్రావు మరణం జిల్లా ప్రజలకు, కాపు సామాజిక వర్గానికి తీరని లోటని అన్నారు. ఆయనతో ఉన్న స్నేహ సంబంధాలను మరువ లేమన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల నారాయణ, తాడిపత్రి మాల్యాద్రి, సింగరాజు కోటేశ్వరరావు, షేక్ అఫ్రిది పాల్గొన్నారు.

దరిశి మండలం త్రిపురసుందరి పురం గ్రామ పంచాయతి

చేపల చెరువు టెండరు-కం-బహిరంగ వేలము పాట

ఆర్.సి.నెం:06 తేది.09.11.2022

ప్రకాశం జిల్లా దరిశి మండలం త్రిపురసుందరి పురం గ్రామపంచాయతి పరిదిలోగల చేపల చెరువు నందు చేపలువేసి పెంచి పట్టుకొనుటకు హక్కులు **2022-23,2023-24** మరియు **2024-25** వరకు అనగా మూడు సంవత్సరములకు గాను **తేది: 16.11.2022** న త్రిపురసుందరి పురం గ్రామపంచాయతి కార్యాలయం నందు **ఉదయం 10.00** గంటల నుండి **మధ్యాహ్నం 4.00** గంటల వరకు బహిరంగ వేలం పాట నిర్వహించబడును.

షరతులు:-

1. అదే రోజు పంచాయతి కార్యాలయం నందు **ఉదయం 10.00** గంటల నుండి మధ్యాహ్నం **12.00 గంటల** వరకు **రూ.1000.00** లు చెల్లించి టెండర్ ఫారం పొందవలేను.పూర్తి చేసిన టెండర్ ఫారం అదే రోజు మధ్యాహ్నం **1.00** గంట వరకు మాత్రమే ఆమోదించబడును.
2. టెండర్ ఫారంతో పాటు ధరావత్తు **రూ 8,25,000/-** ఏదైనా బ్యాంక్ నుండి "పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, త్రిపురసుందరి పురం" పేరు మీద **DD** ని తీసి జతపరచవలెను.
3. బహిరంగ వేలం పాటలో పాల్గొనేవారు ధరావత్తు **రూ 8,25,000/-** చెల్లించి పాటలో పాల్గొనవలెను.
4. ప్రభుత్వ మద్దతు ధర **రూ 33,00,000/-** లు మాత్రమే. చెరువు యొక్క కాల పరిమితి **2022-23, 2023-24,2024-25** అనగా మూడు సంవత్సరములు మాత్రమే.
5. టెండరు -కం- బహిరంగ వేలము పాటలో పాల్గొనేవారు **రూ 7,00,000/-** లకు సాల్వెన్సీ సర్టిఫికేట్ సమర్పించవలెను.
6. బహిరంగ వేలం పాట డిపాజిట్ **మధ్యాహ్నం 2.00 గంట నుండి 3.00** గంటల వరకు మాత్రమే స్వీకరించబడును. వేలం పాట **3.00 గంటల** నుండి ప్రారంభించబడును.
7. టెండరు-కం-బహిరంగ వేలము పాట షరతులు మరియు మిగతా వివరములు కార్యాలయం పనిచెయు సమయంలో వచ్చి తెలుసుకొనవచ్చును.

వెన్నపూస అమల
సర్పంచ్
త్రిపురసుందరి పురం, దర్శి మండలం
సెల్ నెంబరు:8374268585

గల్లా నాగార్జున
పంచాయతి కార్యదర్శి,
గ్రామపంచాయతి,
త్రిపురసుందరి పురం, దర్శి మండలం.
సెల్ నెంబరు:6301900536

బాలుడి అదృశ్యం

గంటల వ్యవధిలోనే కేసును ఛేదించిన పోలీసులు

కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

విశాలాంధ్ర-చీరాల : కేవలం గంటల వ్యవధిలోనే మూడున్నర సంవత్సరాల బాలుడి మిస్సింగ్ కేసును ఛేదించిన చీరాల టూ టౌన్ పోలీసులు. వివరాలలోకి వెళితే బాపట్ల జిల్లా చీరాల మండలం పేరాల మసీద్ సెంటర్ (జక్కువారి వీధి)కి చెందిన షేక్ మాలిక్ అనే మూడున్నర సంవత్స రాలు బాలుడు సోమవారం సాయంత్రం ఆరు గంటల నుండి కనబడడం లేదని బాలుని తండ్రి షేక్ బాజీ చీరాల టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలుడి మిస్సింగ్ ఫిర్యాదుపై బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అదేశాల మేరకు చీరాల సబ్ డివిజన్ డిఎస్పి శ్రీకాంత్ ఆధ్వర్యంలో చీరాల టూటౌన్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్, ఎస్ఐలు సురేష్, చంద్రావతి సిబ్బందిని వేసు వెంటనే బృందాలుగా ఏర్పరిచి కనిపించకుండా పోయిన మూడున్నర సంవత్సరాల వయసున్న బాబుని కేవలం పన్నెండు గంటల వ్యవధిలోపే సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి బాబు అదృశ్యం అయినప్పటి నుండి ప్రతి కదలికపై నిఘా పెట్టి తప్పిపోయిన బాబు ఆచూకీ తెలుసుకొని సదరు బాబును క్షేమంగా తండ్రికి అప్పగించడం జరిగినది. అయితే ఈ కేసులో ఊహించని పరిణామం చోటు చేసుకుంది కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండి పూట గడవడమే కష్టమైనట్లు బాలుని తల్లి తెలిపింది. బాలుడు తల్లి అమ్మమ్మలే వారికి తెలిసిన సాయి చర్మవ్యాధుల హాస్పటల్లో ఆయాగా పనిచేసే కరీమున్ అనే మహిళకు బాబుని అప్పగించడం జరిగింది. తదుపరి తమ తప్పుని కప్పిపుచ్చుకునే క్రమంలో బాలుడు కనిపించలేదని పోలీసులకు ఫిర్యాదు చేయటం ఇక్కడ మరో ట్విస్ట్. పోలీసులు తమదైన రీతిలో ప్రశ్నించడంతో బాలుడి అమ్మ అమ్మమ్మలే స్వయంగా తాము చేసిన తప్పుని పోలీసులు వద్ద ఒప్పుకున్నారు. బాలుడిని తీసుకొని హైదరాబాదులో వేరొకరికి అప్పగించడానికి ప్రయత్నించిన కరీమున్ అనే మహిళకు బాలుడి అమ్మ అమ్మమ్మలకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి బాబుని తండ్రికి అప్పగించారు. ఈ కేసును చీరాల టూ టౌన్ ఇన్స్పెక్టర్ చాలెంజింగ్‌గా తీసుకొని తప్పిపోయిన బాబును క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించినందుకు విశేష ప్రతిభ చూపిన ఎస్సైలు సురేష్, చంద్రావతి, హెడ్ కానిస్టేబుల్ బాజీత్, కానిస్టేబుల్ అహ్మద్ భాషా, సుబ్బారావు, మహిళా పోలీస్ అనిత తదితరులను బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. మసీద్ సెంటర్‌లో నివాస ముంటున్న స్థానిక యువకులు బాలుడు అదృశ్యమై నప్పటి నుండి దొరికే వరకు పోలీసులకు సహ కరించినందుకు సిఐ వారిని అభినందించారు.

వైసీపీ ప్రభుత్వ అరాచకాలను తెలియజేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

విశాలాంధ్ర-కనిగిరి : వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఆర్టిఎస్ యాప్ దోహద పడుతుందని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. కనిగిరిలో బుధవారం అమరావతి గ్రౌండ్స్‌లో నిర్వహించిన టిడిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో జగన్ అరాచక పాలనపై వారు నిప్పులు చెరిగారు. కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి నూకసాని బాలాజీ, దామచర్ల జనార్ధన్ ముఖ్య అతిథులుగా హాజరై వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వారు మాట్లాడుతూ తండ్రి లేని బిడ్డ కదా అని ఒక్కసారి అని బటన్ నొక్కితే ఆ నొక్కడంను ప్రజలపై సీఎం జగన్ చూపిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు కానీ వాటికి జగన్ పాలనలో ఒక్క పైసా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. టీడీపీ అధిష్టానం ఏ పిలుపు ఇచ్చిన దానిని సమర్థవంతంగా అమలు చేస్తూ రాష్ట్రంలోనే కనిగిరి అన్ని విధాలా ముందం జలో ఉందని కితాబిచ్చారు. ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు కనిగిరి నియోజక వర్గంలో దూసుకువెళ్తోందని, భవిష్యత్తు మనదే నని, కష్టపడే తత్వం ఉన్న చంద్రబాబు, ఉగ్రను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. త్రిముఖ దురా దేవి కొలువై ఉన్న భైరవకొనకు భారీ కాన్వాయ్‌తో టీడీపీ శ్రేణులు తరలివెళ్లి పూజలు చేశారు.

ఓటర్ల నమోదుకు 1304 దరఖాస్తులు

విశాలాంధ్ర-బల్లికురవ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు కోసం 1304 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో సిహెచ్ కృష్ణ తెలియజేశారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో 1054, మాన్యువల్‌గా 250 దరఖాస్తులు అంది నట్లు, వీటిలో ఇప్పటివరకు 70 శాతం దరఖా స్తులను పరిశీలించటం జరిగిందన్నారు. ఈనెల 12వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన సమయం ఉంటుందని ఆయన వివరించారు. సమావేశంలో ఈఓఆర్డి సీత మహాలక్ష్మి ఉన్నారు.

ఆయుష్మాన్ భారత్ కార్డుల పరిశీలన

విశాలాంధ్ర-బల్లికురవ : ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవడం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనం చేకూరు తుందని డిఎల్‌డిఓ రాజేష్ అన్నారు. బుధవారం అయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయుష్మాన్ భారత్ కార్డుల ఆన్లైన్ డౌన్లోడ్ ప్రక్రియ గురించి అధికారులతో మాట్లాడారు. అనంతరం స్థానిక ఎస్సీ కాలనీలో లబ్ధిదారుల డౌన్లోడ్ ప్రక్రియను ఎంపీడీవో సిహెచ్ కృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సీతామహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

భీమవరంలో చేపల చెరువుకు వేలం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని భీమవరం గ్రామంలో నిర్వహించిన చేపల చెరువు వేలంపాటలో గరికపాటి వంశీకృష్ణ అత్యధికంగా 14 లక్షల 45 వేలకు వేలంపాటలో పాట దక్కించు కున్నాడు. భీమవరం గ్రామంలో గల సచివాలయంలో బుధవారం గ్రామ సర్పంచి అనమలమూరి సుజాత వెంకటరావు అధ్యక్షతన వేలంపాట నిర్వహించారు. పాత చెరువు సర్వే నెంబం317-1, 317-4, 318-1, 318, 3313-2లో 36 ఎకరాల 46 సెంట్లు కొత్తచెరువు 351-2, 354-1, 354-4లో44 ఎకరాల 95 సెంట్లు విస్తీర్ణంలో చెరువులో ఉన్నాయి. పాత చెరువుకు ప్రభుత్వం మద్దతు ధర 3 లక్షల 50 వేలు కొత్తచెరువు 4 లక్షల 50 వేలు మొత్తం ప్రభుత్వం మద్దతు ధర 8లక్షలకు గాను మొత్తం చెరువు 81 ఎకరాల 41 సెంట్లుకు 14 లక్షల 45 వేలకు పాట దక్కించుకున్నారు. 2022-2023 2024-2025 మూడు సంవత్సరాలకు చాపలు వేసి పెంచుకొనుటకు అంగీకారం కుదుర్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో కే కుసుమ కుమారి, ఈవోపీఆర్డి పి ఓబులేసు, పూరిమెట్ల గ్రామ సర్పంచి ఓగులూరి రామాంజి, పంచాయతీ కార్యదర్శి రమేష్, మధుబాబు అసిస్టెంట్ ఆనంద్ గ్రామస్తులు పాతశాలలు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం

విశాలాంధ్ర-చీరాల : ఓటు హక్కు ప్రజలందరికీ వజ్రాయుధమని పద్దెని మిది సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరూ ఓటును నమోదుచేసుకోవాలని ఆర్డీవో సరోజిని అన్నారు. బుధవారం పట్టణం లోని వైఏ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్వీ ఈఈపీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరోజిని మాట్లాడుతూ ఎసీఈఈపీ ప్రాథమిక లక్ష్యం భారతదేశంలో నిజమైన భాగస్వామ్య ప్రజాస్వామ్యాన్ని నిర్మించడమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకర్రావు, రెవిన్యూ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఉర్దూ దివస్ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : అఖండ భారత సాహితీ చరిత్రలో ఉర్దూ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన అతి కొద్ది మంది సుప్రసిద్ధ కవుల్లో డాక్టర్ ముహమ్మద్ ఇక్బాల్ ప్రథములని ఆయన రాసిన సారే జహా సె అచ్ఛా హిందూసితారా హమారా... అనే దేశభక్తిగీతం నేటికీ భారతీయుల హృదయాలను పరవశింపజేస్తూ, దేశభక్తిని, దేశంపట్ల ప్రేమను ఉద్దీపింపజేస్తున్నదని అటువంటి వ్యక్తి జన్మదినం ఈ రోజు మనందరికీ ఆనందకరమని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ ఇక్బాల్ ప్రఖ్యాత కవి, రచయిత, తత్వవేత్త, సమరయోధుడు, రాజకీయ నాయకుడు అని ప్రపంచ ఉర్దూ దివస్ సందర్భంగా అటువంటి మహనీయుల ఆశయాల సాధనకు కృషి చేయాలని ఉర్దూ ఉపాధ్యాయులు సయ్యద్ బాషా, సజీలా మేడం అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, జీఎల్ రమేష్, రత్నరాజు, ఉషారాణి, ఉమాదేవి, ఆంజనేయులు, వినోద్, శివాంజనేయులు, కాళంరాజు, వేణుగోపాల్, యక్కలి కోటేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన

విశాలాంధ్ర-కనిగిరి : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం కనిగిరి మున్సిపాలిటీలోని 11వ సచివాలయ పరిధి నీలకంఠ వారి వీధిలో గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమం వైస్ చైర్మన్ పులి శాంతి -గోవర్ధన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్ర, చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ వైస్ చైర్మన్ పులి శాంతి గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మాట్లాడటం జరిగింది. నవరత్నాలతో అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాయన్నారు. నీలకంఠం వారి వీధిలో సిమెంటు రోడ్డు అభివృద్ధి చేయాలని కోరగా రోడ్డుకు ఎస్టిమేషన్ వేయించి నిధులు కేటాయించేలా చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సరిత రెడ్డి, జడ్పిటిసి కస్తూరి రెడ్డి, పెరుగు మురళీక ృష?, మాణిక్యరావు సంఘ సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

దేవకి రాజేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ లోని 17వ వార్డు కౌన్సిలర్ దేవకి సత్యవతి కుమారుడైన దేవకి రాజేష్ జన్మదిన వేడుకలు బుధవారం వైయస్సార్ భవన్లో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ కేక్ తినిపించారు. రాజేష్ ఆయు రారోగ్యాలతో సంతోషంగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పిటిసి కస్తూరిరెడ్డి, రంగనాయకులరెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యరావు, సంగు సుబ్బారెడ్డి, పెరుగు మురళీకృష్ణ, కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీరామ్‌రెడ్డి, రంగనాయకులరెడ్డి, రమేష్, మధు, చంద్రయ్య, నితిన్, బిటిఆర్ తదితరులు పాల్గొని కేక్ తినిపించారు.

వరి పైరు పరిశీలన

విశాలాంధ్ర-అర్ధవీడు : మండలంలోని అర్ధవీడు గ్రామంలో వరిపైరునువ్యవసాయ అధికారి యస్‌కె మహమ్మద్ పరిశీలించారు. ప్రస్తుతం వరిలో ఆకుముడత ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడమైనదని తెలిపారు. ఆకుముడత నివారణకు క్లోరిపైరీపాస్2.5మి లీటర్ నీటికి క్లోరాంత్ర నీలప్రోల్ 20 పి 0.4 ఎమ్మెల్ లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 50 పి రెండు గ్రాములు లీటరు నీటికి కలిపి పిచ్చికారి చేయాలని, అలాగే వరిలో దోమ పోటు నివారణకు డైనోఫురాన్ (టోకెన్) లేదా మెట్రోజెన్(చెస్) అనే మందును పిచికారి చేసుకోవాలని, జింకుదాపు లోపం నివారణకు రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ ఐదు నుండి ఏడు రోజుల వ్యవధిలో రెండు మూడుసార్లు పిచికారి చేయడం వలన సమర్థవంతంగా నివారించవచ్చునని రైతులకు సూచించారు. వరిలో పై పాటుగా పోటాస్ ఎరువులు ఎకరానికి అరబస్త వేయడం వలన పురుగులను తట్టుకునే శక్తి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వివిఎ పి రవికాంత్ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్
- బాచిన కృష్ణచైతన్య

విశాలాంధ్ర-అద్దంకి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని వారి అభివృద్ధి కోసం నవరత్నాల పథకాలను రూపొందించి అమలు చేస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం పట్టణంలోని 17వ వార్డులో గడప గడపకు మన ప్రభూత్వం కార్యక్రమంలో కృష్ణచైతన్య పాల్గొని ఇంటింటికి వెళ్ళి వారు ప్రభుత్వం ద్వారా పొందిన లబ్దిని, పథకాలను లబ్ధిదారులకు గుర్తు చేస్తూ జగనన్న ప్రభుత్వం పేదల అభ్యున్నతికి చేపట్టిన పథకాలను వివరిస్తూ అందరూ జగనన్నకు అండగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ ఎల్,ఎస్తేరమ్మ, కమీషనర్ రవికుమార్, వార్డు కౌన్సిలర్ షేక్ జబ్బార్, మున్సిపల్ అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ధృఢంగా ఉండాలి

విశాలాంధ్ర-అద్దంకి : విద్యార్థులు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొని దృఢంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు ఉచిత పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని కృష్ణచైతన్య ప్రారంభించి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్టు ఏ.పి క్లష్టర్ ఇన్‌చార్జి సురేంద్ర మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా అద్దంకి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 25వేల మందికి ప్రతిరోజూ ఉదయం పూట పోషకాహారాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్‌ఈవో రాఘవరావు, ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే గొట్టిపాటి జన్మదిన వేడుక

విశాలాంధ్ర-అద్దంకి : స్థానిక శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలను మండల టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల మధ్య జన్మదిన కేక్‌ను కట్‌చేసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. గార్లపాటి శ్రీనివాసరావు సమకూర్చిన దుప్పట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. వేయిస్థంబాల దేవాలయంలో అయ్యప్పస్వాములకు అన్నదానం వితరణ చేశారు. కార్య క్రమంలో తెదేపా నాయకులు కరి పరమేష్, జొన్నలగడ్డ గోపి, కఠారి నాగేశ్వర రావు, మలాది నటరాజ్ పెంట్యాల రామాంజనేయులు పాల్గొన్నారు.

వాటర్ ఫ్రిడ్జ్ బహూకరణ

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం నియోజకవర్గం తర్లుపాడు మండలంలోని బీసీ బాలుర హాస్టల్ నందు తన సర్వీసును పూర్తి చేసుకొని రిటైర్డ్ అయిన కీర్తిశేషులు శుద్ధికట్టు రామభద్రయ్య జ్ఞాపకార్థం తను పనిచేసిన హాస్టల్లో ఎంతో మక్కువ ప్రేమతో హాస్టల్లో విద్యార్థుల యొక్క మంచినీటి సౌకర్యార్థం కొరకు తన కుమారుడైన శు ద్ధి కట్టు తాతారావు (బుజ్జి శ్రీను) మండల లీగల్ సర్వీస్ కమిటీ మార్కాపురం వారు వాటర్ ఫ్రిడ్జ్ బహుకరించడం జరిగింది. రామభద్రయ్య కాలంలో పనిచేస్తున్నటువంటి సహ ఉద్యోగి అయిన బత్తుల ఏడుకొండల ద్వారా ఫ్రిడ్జ్ ఓపెన్ చేయించడం జరిగింది. రామభద్రయ్య పనిచేస్తున్న కాలంలో వీధుల వెంబడి రోడ్లమీద తిరిగే ఎంతోమంది పేద పిల్లలను బడిలో చేర్పించి మంచి చదువు చెప్పించి ఎంతోమందిని ఉన్నత స్థాయిలో ఉంచిన పలువురు సహోద్యోగులు రామభద్రయ్య కీర్తి ప్రతిష్టలను మంచితనాన్ని కొనియాడారు. భవిష్య త్తులో కూడా ఇలాగే విద్యార్థులు ఎదిగి మంచి ఉన్నత స్థానాన్ని సాధించి భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా నిలవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఏడుకొండలు, బుజ్జి శ్రీను పాల్గొన్నారు.

టంగుటూరులో 'ఎక్స్‌ప్రెస్' ఆపాలని సంతకాల సేకరణ

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరులో ఎక్స్‌ప్రెస్ ఆగాలని మాజీ ఎంపీటీసీ బొడ్డు సతీష్ ఆధ్వర్యంలో సంతకాల స్వీకరణ కార్యక్రమం టంగుటూరు బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రభాకర్ మాట్లాడుతూ టంగుటూరులో రైల్వే స్టేషన్‌లో చుట్టుపక్కల గ్రామాల నుండి రైలు ఎక్కేందుకు సింగరాయకొండ గాని ఒంగోలు గాని వెళ్ళవలసి వస్తుందని కనుక ఎక్స్‌ప్రెస్‌ను ఆపాలని అదేవిధంగా ఆర్టీసీ బస్సులు కూడా తర్వాత లోపలికి రావట్లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధికారులు స్పందించి టంగుటూరు రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ ఆపేలాగా చర్యలు తీసుకోవాలని మాస్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా తహశీల్దార్‌కు ప్రజా ప్రతినిధులకు అందజేస్తామని బుధవారం సంతకాలు సేకరణ జరిగించామని దీక్షలో కూర్చున్న గుడ్డ సతీష్ తెలిపారు. దీక్షకు సంఘీభావంగా ప్రజా సంఘాల నాయకులు టిడిపి నాయకులు నాగ శీను, కెవిపిఎస్ నాయకులు వి మోజెస్, కళా జాతర నాయకులు జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు.

కనగాల కుటుంబ సభ్యులను పరామర్శించిన కరణం వెంకటేష్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఉప్పుగుండూరు తెలుగుదేశం పార్టీ గ్రామ మాజీ అధ్యక్షులు కనగాల శ్రీనివాసరావు తండ్రి కనగాల చిరంజీవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఉప్పుగుండూరు గ్రామంలోని వారి నివాసానికి కరణం వెంకటేష్ బాబు చేరుకుని కనగాల చిరంజీవి చిత్రపటాన్ని పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కనగాల శ్రీనివాసరావు, వారి తమ్ముడు కనగాల రామకృష్ణల కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట గోగినేని ఆంజనేయులు, సాధినేని అంజనేయులు, ఒమ్మెవరం గ్రామ సర్పంచ్ పాలపర్తి బాలకోటి, నల్లూరి భాస్కర్‌రావు, కే సేల్వం, టి శ్రీనివాసరావు, జివిఆర్, గడ్డిపాటి రామకృష్ణ, పిన్నక శ్రీకాంత్, జంజనం సుబ్బయ్య, తదితరులు ఉన్నారు.

గర్భిణులకు మందుల పంపిణీ

విశాలాంధ్ర-చీరాల : గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రక్తహీనత, ప్రెగ్నెన్సీ ప్రేరిత రక్తపోటు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని,రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కాబోయే తల్లులకు మందులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని రోటరీ ప్రెసిడెంట్ డాక్టర్ ఇస్తర్ల బాబురావు అన్నారు. ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అర్బన్ హెల్త్ సెంటర్ మరియమ్మ పేటలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. డాక్టర్ ఇస్తర్ల బాబురావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలందరు డాక్టర్ ను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పోషకాహార లోపం రాకుండా ముందస్తుగా వైద్యుల సలహా మేరకు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని అన్నారు. తదనంతరం గర్భిణీ స్త్రీలకు ఉచితంగా కాల్షియం ట్యాబ్లెట్లు, ఐరన్ సిరప్లు తదితర మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారిణి డాక్టర్ శిరీష, రోటరీ సభ్యులు కృష్ణమూర్తి, ఎంవి రమణారావు, సురేష్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అన్నా భూమిపూజ

విశాలాంధ్ర-గిద్దలూరు : నగర పంచాయతీ పరిధిలోని ప్రధాన మంత్రి అవాస యోజనా పథకం కింద నిర్మించిన టిడ్కో గృహాల సముదాయల ఆవరణలో పలు అభివృద్ధి పనులకు గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు బుధవారం భూమిపూజ చేశారు. ఈ నిధులతో టిడ్కో గృహాల సముదాయల ఆవరణలో అంతర్గత సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, నీటి రిజర్వాయర్లు,మంచినీటి సరఫరా పైప్ లైన్స్, బోర్ వెల్స్, అర్వో ప్లాంట్స్, కరెంటు సప్లై పలు అభివృద్ధి పనులు చేయనున్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేదవాని సొంత ఇంటి కళ నెరవేర్చడమే ప్రధాన లక్ష్యమన్నారు. 300 చదరపు అడుగుల నివాస గృహాలను రూపాయికే అందచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ, నగర పంచాయతీ కమిషనర్ వై రామకృష్ణ, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వాసవి డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-మార్కాపురం : అన్ని దానాల్లో కన్న రక్త దానం ఎంతో గొప్పదని, తద్వారా ప్రాణాపాయ స్థితిలో వున్న వారి జీవితాలను నిలపవచ్చని వాసవి విద్యా సంస్థల కరస్పాండెంట్ గోళ్ళ సుబ్బరత్నం అన్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు (ఎపివివిపి) పిలుపు మేరకు బుధవారం స్థానిక వాసవి డిగ్రీ కళాశాలలో రక్త దాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వైద్యశాల సూపరింటెండెంట్ శివనాయక్ ప్రారంభించారు. వాసవి కళాశాల విద్యార్థులు 45 మంది రక్త దానం చేశారు. కళాశాల కరస్పాండెంట్ సుబ్బరత్నం (బాబు) మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో ఆధునిక విద్యను అందిస్తూనే మరోవైపు ఉన్నత విలువలను,అలాగే సామాజిక కోణంలో విద్యార్థులకు సేవా దృక్పథాన్ని పెంపొందిస్తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన వారందరికీ వాసవి కళాశాల ప్రిన్సిపాల్ కె.రాము కృతజ్ఞతలు తెలిపారు. రక్త దాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ఎస్ కె.ఖాన్, రమేష్‌లు పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు.

ఆర్ఓ ప్లాంట్‌ను పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ

ఆర్ఓ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని అంబేద్కర్ నగర్‌లో ఉన్న ఆర్ఓ ప్లాంట్‌ను బుధవారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు పరిశీలించారు. గత కొంతకాలంగా మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా ఉన్న ఆర్ఓ ప్లాంట్‌ను మరమ్మత్తులు చేయించి ఉపయోగంలోకి తీసుకురావాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య ఎంపీడీవో కె యుగ కీర్తిని కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దారా అంజయ్య ఎంపీడీవో యుగ కీర్తిని కలిసి మాట్లాడుతూ 2015వ సంవత్సరంలో అప్పటి ఒంగోలు ఎంపీ వైవి సుబ్బారెడ్డి నిధులతో అంబేద్కర్ నగర్లో త్రాగునీటి సమస్యను నివారించాలని ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. మూడు సంవత్సరాలకు పైగా ఈ ప్లాంట్ నిర్విరామంగా పనిచే సిందని 2019 నుండి ఆరో ప్లాంట్ పనిచేయకుండా నిలిచిపోయిందని అప్పటినుండి మరమ్మతులకు నోచుకోక అది నిరుపయోగంగా పడి ఉందని అంబేద్కర్ నగర్‌లో 400 కుటుంబాలు దీనివల్ల తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని ఆయన ఎంపీడీవో దృష్టికి తెచ్చారు. నిధులు కొరత ఏర్పడినట్లయితే కలెక్టర్ ప్రత్యేక పర్మిషన్ ద్వారా ఆరవ ప్లాంట్‌ను పునరుద్ధరించాలని ఆయన కోరారు. దీనికి స్పందించిన ఎంపీడీవో యుగ కీర్తి వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావుకు ఆదేశాలిస్తూ ప్లాంటును పరిశీలించి ఎంత మేర నిధులు అవసరమో ఎస్టిమేట్స్ వేయాలని కోరారు. దీనితో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు ఆర్ఓ ప్లాంట్‌ను పరిశీలించి, త్వరలో మరమ్మ త్తులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులచుగు మోషే, పులి శ్రీను, బంటుపల్లి ప్రకాశం, దమ్ము వీరయ్య పాల్గొన్నారు.

10 నుంచి డిగ్రీ 2వ సెమిస్టర్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిగ్రీ 2వ సెమిస్టర్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో 10వ తేది గురువారం నుండి ప్రారంభమవుతుందని ప్రధానాచార్యులు డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులకు సంబంధించిన ఇంగ్లీషు, తెలుగు, హిందీ, సంసంస్కృతం, హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటిక్స్, కామర్స్, బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, మేథమాటిక్స్, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్ పేపర్లతో పాటుగా లైఫ్ స్కిల్ మరియు స్కిల్ డెవలప్‌మెంట్ పేపర్లకు గురువారం నుండే మూల్యాంకన సమూహాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని క్యాంప్ ఆఫీసర్‌గా కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, వాల్యుయేషన్ ఆఫీసర్‌గా డాక్టర్ ఎం శేషకుమార్, స్ట్రాంగ్ రూమ్ ఆఫీసర్‌గా కె పవన్‌కుమార్, టీచర్ అసోసియేట్‌లుగా డాక్టర్ పిఆర్‌కె ప్రసాద్, సీహెచ్ రాజేష్, జె రాము వ్యవహరిస్తారని డాక్టర్ కె మధుసూదన్ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరీక్షల అధికారుల నుండి ఉత్తర్వులు పొందిన మార్కాపురంతో పాటు కంభం, బేస్తవారిపేట, గిద్దలూరు, కొమరోలు, దోర్నాల, ఎంర్రగొండపాలెం, దర్శి, పొదిలి, కనిగిరి, పామూరు, దొనకొండ, డిగ్రీ కలాశాల ఎక్సామినర్‌లు 10వ తేది నుండి, స్క్రుటినైజర్‌లు 11వ తేది శుక్రవారం నుండి గుర్తింపు కార్డు, టీచర్ ప్రొఫైల్‌లతో మధ్యాహ్నం 1 గంటలకు క్యాంపుకు హాజరు కావాలని క్యాంపు ఆఫీసర్ పి శ్రీధర్‌కుమార్ తెలిపారు.

విద్యార్థులతో ర్యాలీ

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం నియోజకవర్గంలో అసెంబ్లీ ఓటర్ నమోదు అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో ర్యాలీ జరిగింది. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతి, యువకులు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులో భాగంగా ఓటర్ గా ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని మండల ఇంచార్జ్ తహాశీల్దార్ ఎస్ కె.పర్వీనా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరి కుమార్, మండల విద్యాశాఖాధికారి రామ్ దాస్ నాయక్, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సిహెచ్ రాజబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సంతమాగులూరు : మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ జన్మదినం సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ నాయకులు కుందూరు గ్రామాలలో నాగుబోతు సుజాత ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపటంతో పాటు అదే గ్రామానికి చెందిన తేలప్రోలు రమేష్ ఆధ్వర్యంలో సంతమాగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పెద్ద సంఖ్యలో పండ్లు ఫలాలను పంపిణీ చేశారు మక్కినవారిపాలెం పాఠశాల విద్యార్థులకు మక్కిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలకలు పుస్తకాలు నోట్స్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలములోని తెలుగుదేశం పార్టీ నాయకులు గోరంట్ల ఎల్లమంద కిషోర్ కుప్ప కొండలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ధూపాటి ఏసోబు నాగుబోతు శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి పిడతల జయంతి

విశాలాంధ్ర-గిద్దలూరు : నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్, రాష్ట్ర మాజీ శాసనమండలి చైర్మన్, రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మాత్యులు కీ.శే. పిడతల రంగారెడ్డి 105వ జయంతిని పురస్కరించుకొని ఆయన స్మారక మందిరం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన కోడలు గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల సాయి కల్పనా రెడ్డి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్వమత ప్రార్థనలు చేసిన పలువురు ప్రముఖులు పిడతల రంగారెడ్డి నియోజకవర్గానికి చేసిన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులు, పిడతల అభిమానులు, రాజకీయ ప్రముఖులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, శ్రీ వివేకానంద విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఆర్ పోలిరెడ్డి, ఎం.మురళీకృష్ణ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొని వారికి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈడబ్ల్యూఎస్‌పై కోర్టు తీర్పును పునఃసమీక్షించాలి

సుప్రీంకోర్టు తీర్పుపై నిరసనను వ్యక్తం చేస్తున్న నాయకులు

విశాలాంధ్ర-చీమకుర్తి : ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్ పై సుప్రీంకోర్టు అయిదు గురు ధర్మా సనము ఇచ్చిన తీర్పు పునర్ సమీక్షించాలని జిల్లా బిసి సంఘం ఉపాధ్యక్షులు దోమల పుల్లయ్య డిమాండ్ చేశారు. చీమకుర్తిలోని శ్రీ భద్రావతి భావనాషి కళ్యాణ మండపము నందు బిసి సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు దోమల పుల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల బిసి నాయకులు, సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ పై ఇచ్చిన తీర్పు దేశంలోని వెనుకబడిన కులాలను ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో అనగదొక్కటానికి ప్రధాన పాత్ర పోషించే విధంగా ఉందని వెంటనే సుప్రీంకోర్టు అయిదు గురు ధర్మాసనము ఇచ్చిన తీర్పులో ముగ్గురు న్యాయమూర్తులు మాత్రమే సమర్ధించారని మిగిలిన ఇద్దరు న్యాయమూర్తులు అసమ్మతిని తెలియజేశారని దోమల పుల్లయ్య అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల మల్లికార్జున మాట్లాడుతూ అనేక రాజకీయ పార్టీలు సామాజిక సంఘాలు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై మరల ఆలోచించి సరైన నిర?యం తీసుకోవాలని కోరుతున్నారని కోరారు.దేశంలో న్యాయవ్యవస్థ పార్లమెంట్ వ్యవస్థలో బిసి జనాభా తగిన నిష్పత్తిలో లేకపోవడం వలనే ఇటువంటి తప్పిదాలు జరుగుతున్నాయని పిన్నికి శ్రీనివాసరావు అన్నారు. దేశంలో 57శాతం పైగా ఉన్న బీసీ జనాభా కు అటు పార్లమెంట్ లోను ఇటు రాష్ట్ర అసెంబ్లీలలో తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని దేశవ్యాప్తంగా ఉన్న బీసీ జనాభా గణన ను చేపట్టాలని సమావేశంలో పాల్గొన్న బి.సి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రెండు పర్సెంట్ ఉన్న అగ్రకుల నిరుపేదలకు పది పర్సెంట్ రిజర్వేషన్ ఇవ్వడం అన్యాయం మని 52శాతం ఉన్న బిసిలకు 27శాతం రిజర్వేషన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మురలీధర్ రావు కమిషన్ రిపోర్ట్ ప్రకారము బీసీలకు 44శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తెలియజేసిన ధర్మాసనం మాత్రము 50శాతం రిజర్వేషన్ మించరాదని కోర్టు తీర్పు ఇచ్చిందని అయితే వెంటనే బిసి కులాలకు 44 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బిసి సంఘాల నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బి సి సంఘం ఉపాధ్యక్షులు దోమల పుల్లయ్య, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బత్తుల మల్లికార్జున, రచయితల సంఘం అధ్యక్షులు ఎన్నిక శ్రీనివాస్ యాదవ్,పద్మశాలి సంఘం అధ్యక్షులు చింత గింజల అశోక్,సీనియర్ బి సి నాయకులు కోట రాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ కవర్తపు రాఘవరావు ఆర్‌డిఎఫ్ అధ్యక్షులు విస్తర్ల శంకర్ ఉద్యోగ సంఘం నాయకులు నలమోలు హరిప్రసాద్ గోలి యోగయ్య కడప రామకృష్ణ దొంతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మండల మాజీ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య గుండెపోటుతో మృతి

వెంకటసుబ్బయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, (ఇన్‌సెట్‌లో ఫైల్ ఫొటో)

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, ప్రస్తుతం గౌరవ అధ్యక్షులుగా పదవిలో కొనసాగుతున్న చిన్ని వెంకటసుబ్బయ్య (71) బుధవారం ఉదయం 9 గంటలకు హఠాత్తుగా గుండెపోటు రావడంతో మరణించడం జరిగింది. శ్వాసకోశ వ్యాధితో మార్కాపురం లోని కందుల ఓబుల్ రెడ్డి ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం ఒంగోలు సంఘమిత్ర వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో గుండెపోటుతోమ ృతి చెందడం జరిగింది. ఈయన మండలంలో ఆర్యవైశ్య సంఘానికి నాలుగు సార్లు అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాడు. ప్రస్తుతం మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు గాను, వెలుగొండ వెంకటేశ్వర స్వామి ఆలయ అన్న సత్ర కమిటీ గౌరవ అధ్యక్షులుగాను మరియు నాలుగు దశాబ్దాల కాలంనుండి నేటి వరకు మీర్జా పేట పంచాయతీలో అజాతశత్రువుగా ఎలాంటి మచ్చ లేకుండా, మంచి వ్యక్తిత్వంతో, అందరివాడిగా రేషన్ షాపు డీలర్ గాకొనసాగుతున్నాడు. ఈయనకు సంతానం లేరు భార్య కలిగి ఉన్నాడు. ఈయన మరణ వార్త వినగానే పలువురు ప్రముఖులు, గ్రామ ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈయన మృతి పట్ల మార్కాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, తర్లుపాడుమండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు, మండల వైఎస్సార్సీపి కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ డి పెద్ద మీరయ్య, దేవిరెడ్డి పార్వతి రమేష్ రెడ్డిలు ఎంపీటీసీ, దేవిరెడ్డి భాస్కరరెడ్డి, మీర్జా పేట, డి కాశయ్య, గొల్లపల్లి మాజీ సర్పంచ్ వై, రామిరెడ్డి, తాతిరెడ్డి మల్లారెడ్డి, తాతి రెడ్డి రంగారెడ్డి విశ్రాంత ఉపాధ్యాయుడు, మండలఆర్యవైశ్య సంగం అధ్యక్షుడు కె.వి జగన్ బాబు, ఆలిండియా వాసవి సత్ర సముదాయం కార్యవర్గ సభ్యులు పోలేపల్లి జనార్దన్‌రావు, దోగిపర్తి మల్లికార్జునరావు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

ఆటో బోల్తా... వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రెంటచింతల : రెంటచింతల మండలం తుమృకోటలో బుధవారం సాయంత్రం జరిగిన రహదారి ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందింది. స్థానిక పోలీసులు తెలిపిన ఘటనా వివరాలిలా ఉన్నాయి. మాచర్ల నుంచి తుమృకోటకు వస్తున్న ఆటో బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న పొట్టిపోగు ముత్యాలమ్మ(61) మృతి చెందింది. మిగిలిన ఏడుగ్గురికి స్వల్ప గాయాలైనాయి. ముత్యాలమ్మ భర్త పాలేషు గతంలోనే చనిపోయాడు. ఒక్క కుమార్తె జయలక్ష్మిని కల్గిఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై హనుమంతరావు తెలిపారు.

జీజీహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీను నాయక్ మృతి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు ప్రభుత్వ ఆసు పత్రిలో ఫారెన్సీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ శీను నాయక్(46) బుధవారం తెల్లవారు జామున గోరంట్లలోని తమ స్వగృహంలో మృతి చెందారు. రేపల్లె ప్రాంతానికి చెందిన డాక్టర్ శ్రీను నాయక్ గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారిగా పనిచేశారు.

తమాషాలు చేస్తూ.. కట్టు కథలు చెపితే ఉద్యోగాలు ఉండవ్

– కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర-బాపట్ల : గ్రామ సంఘాల వ్యవస్థను బలోపేతం చేయకుండా తమాషాలు చేస్తూ కట్టు కథలు చెపితే ఉద్యోగాలు ఉండవ్ అని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఘాటుగా మందలించారు. డీఆర్డీఏ, ఏవైకేపీ అధికారులతో బుధవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల పొదుపు మహిళల ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత కల్పించి సంఘాల పురోభివృద్ధికి అధికారులు తోడ్పాటునందించాలని తెలిపారు. జిల్లాలోని గ్రామసంఘాలు, స్వయం సహాయక సంఘాల పుస్తక నిర్వహణ సరిగా లేదన్నారు. ఉన్నతి పథకం ద్వారా నిరుపేద ఎస్సీ,ఎస్టీ మహిళల అభ్యున్నతికి మీ వంతు కృషిచేసి రుణసదుపాయం జీవనోపాధిని పెంచేలా ఉండాలన్నారు. అదేక్రమంలో రుణాల తిరిగి చెల్లింపులు సకాలంలో ఉండాలన్నారు. అద్దంకి మండలంలో ఒక కోటి రూపాయల మొండి బకాయిలు ఉండడంపై ఆరా తీశారు. అలాగే జె.పంగులూరు మండలంలో రూ.1.59 కోట్లు, కొరిశపాడులో రూ.64.89 లక్షలు, వేటపాలెంలో రూ.26.41 లక్షలు, సంతమాగులూరు రూ.47.7 లక్షల బకాయిలు ఉండడం ఏమిటని ప్రశ్నించారు. బకాయిలు పెరిగిపోతున్న పట్టించుకోవడం లేదని, సిబ్బంది పనితీరు బాగోలేదన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షణ లేక సంఘాలు పురోభివృద్ధిలో పయనించలేక పోతున్నాయన్నారు. మీ చేతగానితనంతో వ్యవస్థను నాశనం చేయవద్దని ఘాటుగా మందలించారు. ఆర్.ఆర్ చట్టం కింద సి.ఐ.ఎఫ్ నగదు వసూలుకు అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో 33,546 స్వయం సహాయక సంఘాలు ఉంటే అందులో 3,40,428 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. పొదుపు మహిళల జీవనోపాధుల వృద్ధికి అధికారులు సహకరించాలన్నారు. సంఘాల ఆర్థికాభివృద్ధికి పంపిణీ చేసిన సామాజికి పెట్టుబడి నిధి అమలుపై పర్యవేక్షణ ఉండాలన్నారు. రికవరి చేయకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. చిన్నగంజాం మండలంలో రూ.33.68 లక్షలు బకాయిలు ఉండగా వాటికి వడ్డీ సొమ్ము రూ.9.71 లక్షలకు చేరిందన్నారు. బాపట్లలో రూ.11.52 లక్షల బకాయిలు ఉండగా వివిధ మండలాలలో లక్షల రూపాయలమేర బకాయిలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం పంపిణీ చేసిన సొమ్ము ప్రతి రూపాయి తిరిగి చెల్లించాల్సి ఉందని ఆమె స్పష్టం చేశారు. కొంతమంది అధికారుల వద్ద సమగ్రమైన నివేదికలు లేకపోవడంపై ఆమె మండిపడ్డారు. మహిళల ఎదుగుదలకు క్షేత్రస్థాయిలోని అధికారులు అడ్డంకిగా ఉండరాదని కలెక్టరు చెప్పారు. ఏపీఎంలు,సీసీలు తప్పు చేస్తే సస్పెండ్ చేస్తామని ఆమె తెలిపారు. పొదుపు సంఘాలలోని 20,902 మంది మహిళలకు పక్కా గృహాలు నిర్మించుకోడానికి రుణాలు అందించగా 1,635 మందికి రుణం ఇవ్వకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు రుణసదుపాయం కల్పించాలన్నారు. జగనన్నతోడు పెండింగ్ రుణాలను లబ్దిదారులకు పంపిణీ చేయాలన్నారు. నాటుసారా కాస్తూ పట్టుబడిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని ఆదేశించారు. మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందుకోసం మహిళా సంఘాలను ఆన్‌లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. తద్వారా ప్రజలకు చౌకగా వస్తువులు అందుతాయని ఆమె వివరించారు. వై.యస్.ఆర్ పింఛన్ కానుక పంపిణీలో సాంకేతిక సమస్యలు వస్తున్నాయన్నారు. బయోమెట్రిక్ యంత్రాల ద్వారా ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారానికి అదనంగా యంత్రాల కోసం ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ పి.డి బి.అర్జున్ రావు, డి.పి.ఎమ్ లు యు. సుబ్బారావు, సుబ్బాచారి, ఒంగోలు సుధాకర్, కె.రవికుమార్, హర్షవర్ధన్, ప్రమీలా కుమారి, ఏరియా కో-ఆర్డినేటర్లు, ఏ.పి.ఎమ్ లు, పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-దుర్గి : చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మాచర్ల జూనియర్ సివిల్ కోర్టు సీనియర్ జడ్జి సీహెచ్ మధుబాబు అన్నారు. మండల కేంద్రమైన దుర్గిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో మాచర్ల జాతీయ న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ న్యాయం సేవా దినోత్సవ కార్యక్రమము నిర్వహించారు. చట్టాలు, హక్కులు, విధులు, రాజ్యాంగం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి, మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు షేక్ గౌస్ పాష, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-నరసరావుపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం రాష్ట్రంలో విద్యాభివృద్ధి లక్ష్యంగా నాడు-నేడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని జొన్నలగడ్డ హైస్కూల్లో రూ.84 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఏడు తరగతులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జొన్నలగడ్డ గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి సుమారు రూ.1.77 కోట్ల నిధులను కేటాయించామన్నారు. పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం పూర్తి అయితే 400 మంది విద్యార్థులు చదువుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-నూజెండ్ల : రాష్ట్ర ప్రభుత్వం అర్హతే ప్రామా ణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. బుధవారం మండలంలోని ముప్ప రాజు వారిపాలెం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' రెండవ రోజు నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా ఎంత లబ్ది పొందారని వివరించారు.

జీవో 21 రద్దు చేయాలని నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా

విశాలాంధ్ర - కర్లపాలెం : ఆటో మోటారు వాహనాలపై భారీగా జరిమా నాలు విదించేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెం 21ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద దర్నా చేయనున్నట్లు సీపీఐ ఏరియా కార్యదర్శి జేబీ శ్రీధర్ తెలిపారు. కర్లపాలెంలో నిర్వహించిన విలేకర్ల సామావేశంలో మాట్లాడుతూ ఏపీ వర్కర్స్ ఆటో యూనియన్ ఏఐటీయూసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దర్నాకు పిలుపినిచ్చినట్లు తెలిపారు. ఆటో మోటారు వాహనాలపై పెండింగ్‌లో ఉన్న ఈ- చెలాన్లు రద్దు చేయాలన్నారు. ప్రమాదకరంగా గుంతలు లేకుండా రోడ్లు వేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలన్నారు. డీజల్, పంటగ్యాస్, విద్యుత్, ఇంటిపన్ను, చెత పన్నులను రద్దు చేసి కార్మికులకు జీవనోపాధి కల్పించాలని కోరారు. ఆట్, మోటార్ వాహనాలపై పెంచిన గ్రీన్ ట్యాక్స్ రోడ్ ట్యాక్, టోల్‌ప్లాజా ఫీజులు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా, నియోజకవర్గ అధ్య క్షులు, కార్యదరులు సన్నమూరి శ్రీనివాస రావు, మామిడి బత్తుల అశోక్, ఆటో కార్మిక సంఘుం అధ్యక్షులు షేక్ షబ్బీర్, డి.గోపి. షేక్ రఫీ, షేక్ ఖాజా, మణికంఠ, షేక్ సుభానీ, పి.అంజి, డి. సంజయ్, కె.సుబ్బారావు తదితరులున్నారు.

ప్రజల చెంతకే సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-దుర్గి : ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు నవరత్నాలు ప్రవేశపెట్టి వాటి ఫలాలను ప్రజల చెంతకే చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ప్రభుత్వ విప్, జిల్లా పార్టీ అధ్యక్షుడు, జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముటుకూరు గ్రామానికి ఆయన విచ్చేశారు. బుధవారం రాత్రి ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాల ద్వారా ఏ కుటుంబానికి ఎంతంత లబ్దిని పొందారో వివరించారు. సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రజల చెంతకే సంక్షేమ పథకాలను అందిస్తున్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ముందుగా ఎంపీపీ ఏచూరి సునీతాసాయిశంకర్, సర్పంచ్ తోటకూర వెంకటనరసమ్మ నాగేశ్వరావు, ఎంపీటీసీ పసుపులేటి వెంకట్రామయ్య, ఉప సర్పంచ్ గొంది నాసరయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డికి ఘన స్వాగతం పలికారు. తొలుత అయ్యప్పస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం పెద్దబాయి, కేశంశెట్టి అంజయ్య, జాస్తి రామూర్తి, కొల్లి హనుమయ్య, కట్టెబోయిన రవి, పులిమెల ప్రసాద్, పేర్ల వెంకటేశ్వర్లు, మారుతీ, కటకం చినవెంకటయ్య పాల్గొన్నారు.

వనరులు ఉన్నా వెనకడుగు వేస్తే ఎలా..

– కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర - బాపట్ల : గృహ నిర్మాణాల కోసం ప్రభుత్వం వనరులు కల్పిస్తున్నా వెనకడుగు వేస్తే ఎలా అంటూ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బాపట్ల పట్టణంలోని ప్యాడిసన్ పేట, ములపాలెం జగనన్న లేఅవుట్లను జిల్లా కలెక్టరు బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. అర్థాంతరంగా నిలిచిన గృహాల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. గృహనిర్మాణాలు మొదలుకాకపోవడంపై అధికారులు, సచివాలయాల సిబ్బందిని నిలదీశారు. గృహనిర్మాణాలకు అవసరమైన నిధులు, సామగ్రి, రుణసదుపాయం కల్పిస్తున్నప్పటికి లబ్దిదారులు ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. జగనన్న కాలనీలలోని పక్కా గృహాలు త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నెలవారిగా జీతాలు తీసుకుంటున్నందుకైనా ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలని హెచ్చరించారు. 20నెలల క్రితం ప్లాట్లు పంపిణీ చేసి ఇసుక, ఇనుము, సిమెంటు వంటి సామగ్రి, నీరు, విద్యుత్, రహదారులు ఏర్పాటు చేసినప్పటికి నిర్మాణాలలో పురోగతి లేకపోవడం ఏమిటని నిలదీశారు. సచివాలయాల సిబ్బందిపై ఉంచిన నమ్మకాన్ని పోగట్టరాదని ఆమె సూచించారు. చిత్తశుద్ధితో పనిచేయాలని, పక్కాగృహాల నిర్మాణంపై విస్తృత స్థాయిలో లబ్దిదారులను చైతన్యపరచాలన్నారు. ఇందుకోసం అన్ని శాఖల అధికారులు సంయుక్తంగా పనిచేయాలని, జిల్లా పురోభివృద్ధికి సహకరించాలని ఆమె తెలిపారు. ఆమె వెంట గృహనిర్మాణ శాఖ పి.డి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్, మెప్మా పి.డి టి.రవికుమార్, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జంగాలకు ఎస్టీయూ ఆధ్వర్యంలో సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు : సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికైన కామ్రేడ్ జంగాల అజయ్ కుమార్‌కు ఎస్టీయూ గుంటూరు, పల్నాడు జిల్లాల నాయకులు బుధవారం కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. అభినందనలు తెలియజేసిన వారిలో ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జోసఫ్ సుధీర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి కాకుమాను జోజప్ప, గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గేరా మోహన్ రావు, చంద నరసింహా రావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు, రాష్ట్ర కౌన్సిలర్, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ షేక్ బాజీ తదితరులు ఉన్నారు.

పనుల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు

– నగర కమిషనర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగరంలో ఈ నెల 11న జరిగే ముఖ్యమంత్రి పర్యటనలో చేపట్టాల్సిన పనుల పర్యవేక్షణకు నగరపాలక సంస్థ నుంచి అధికారులతో ప్రత్యేక బృందాలను నియమించామని నగర కమిషనరు కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం కమిషనరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్, నగరంపాలెం జంక్షన్, మెడికల్ కాలేజి రోడ్, మూడు బొమ్మల సెంటర్‌లో జంక్షన్ అభివృద్ధి పనులు, పెరేడ్ గ్రౌండ్ నుంచి రమేష్ హాస్పిటల్ వరకు జరుగుతున్న డివైడర్ పెయింటింగ్, శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో స్టేజి, సీటింగ్, లైటింగ్ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 11న మైనారిటీల సంక్షేమ దినోత్సవం సందర్భం గా గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్ర మంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాల్గొనున్నారని, ముఖ్యమంత్రి పర్యటనలో చేపట్టాల్సిన పనుల పర్యవేక్షణకు ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య విభాగాదిపతులను, డిప్యూటీ కమిషనర్లను ప్రత్యేక పర్యవేక్షణ అధికారులుగా నియమించామన్నారు. డివైడర్ పెయింటింగ్ పనులు మందకొడిగా జరగడం గమనించి, ఎక్కువ టీంలను ఏర్పాటు చేసుకొని, బుధవారం రాత్రికి పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణకు ఇప్పటికే ప్రత్యేకంగా శానిటరీ ఇన్స్‌స్పెక్టర్లకు విధులు కేటాయించామని, అందుకు తగిన విధంగా కార్మికులతో గ్యాంగ్ వర్క్ ద్వారా రోడ్ల స్వీపింగ్, బ్రషింగ్, క్లీనింగ్, హై బర్మ్స్ తొలగింపు పనులు వేగంగా జరిగేలా ఇన్స్‌స్పెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. విజ్ఞాన మందిరం ఆడిటోరియంలో లైటింగ్, పెయింటింగ్, సీలింగ్, స్టేజి, సౌండ్ సిస్టం ఏర్పాటు, ఫుడ్ కౌంటర్స్ పనులు వేగంగా జరిగేలా ఇంజి నీరింగ్ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. స్టేజి మీద ఎయిర్ కండిషనర్లు, జనరేటర్లు ఏర్పాటు, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సీపీడీసీఎల్ ఈఈని ఆదేశించారు. హెలిప్యాడ్, విజ్ఞాన మందిరంలో, పార్కింగ్ ప్రదేశంలో మొబైల్ టాయ్ లెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. వెంకటేశ్వర విజ్ఞాన మందిరం చుట్టుపక్కల అనధికార హోర్డింగ్స్, బోర్డులు, చెట్ల కొమ్మలు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను, డివైడర్ మీద గ్రీనరీ ఏర్పాటు చేయాలని ఏడీహెచ్‌నీ ఆదేశించారు. పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఆర్‌డీఓ ప్రభాకర రెడ్డి, ఎస్ఈ భాస్కర్, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, ఈఈ సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, సిటీ ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, ఏడీహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.